తొలి వెలుగు
www.tolivelugu.com
శనివారం, 25 సెప్టెంబర్ 2021

# ఆ పాపం మీది కాదా కేసీఆర్!

- యువరైతు ఆత్మహత్యపై..
- రేవంత్ రెడ్డి భావోద్వేగ ట్వీట్
- ఇకనైనా స్పందిస్తారా..?
- మరో ఉసురుపోకుండా చూస్తారా?






**హైదరాబాద్, తొలివెలుగు:** పొలాలలో పారాల్సిన నీరు, పేదల కన్నీటి వెంట జాలువారుతుంటే.. పరిహారం ఇవ్వాల్సిన పాలకుడు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటే.. యువరైతు రాజేష్ ఆత్మహత్యలో నేరగాడు కేసీఆర్ కాదా!?ఇప్పటికైన స్పందిస్తారా.. మరో రైతు ఊపిరిపోకుండా చూస్తారా!? అంటూ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి భావోద్వేగంగా ట్వీట్ చేశారు.కాళేశ్వరం బ్యాక్ వాటర్ లో పంట మునగటంతో ప్రభుత్వం పరిహారం ఇవ్వదన్న బెంగతో అప్పుల బాధతో యువరైతు రాజేష్ ఆత్మహత్య చేసుకున్నారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు జెండా వాడకు చెందిన రాజేష్ బతుకమ్మ వాగు దగ్గర 6ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తిపంట వేశాడు.కానీ వరదలకు పంట నీట మునిగింది.అన్నారం బ్యారేజ్ లో స్టోర్ చేసిన వాటర్ వెనుక ఉన్న పత్తి పంటలను ముంచెత్తింది. దాన్ని చెడగొట్టి మిర్చి పంట వేశాడు.కానీ మళ్లీ అదే పరిస్థితి. పైగా మూడు సంవత్సరాలుగా రాజేష్ ఇలా నష్టపోతూనే ఉన్నాడు. ఓవైపు పెరుగుతున్న అప్పులు, వడ్డీలు...మరోవైపు పరిహారం కోసం ఎదురు చూపులు. దీంతో భవిష్యత్ పై భయంతో స్థానిక చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఆ రెండూ ఔట్




ఢిల్లీ, తొలివెలుగు: కరోనా వైరస్‌కు చికిత్స పేరుతో విచ్చలవిడిగా ఎన్నో రకాల మందులు వాడాం.వైద్యంలో పేరు మోసిన డాక్టర్లు సైతం కొన్నిమందులను ఐసీఎంఆర్,అమెరికా ఎఫ్.డి.ఏ సూచన మేరకు సూచించారు. కానీ ఫస్ట్, సెకండ్ వేవ్‌లు పూర్తయ్యాక గానీ ఆయా మందుల ప్రభావం ఏంటో తెలిసిరాలేదు.తాజాగా ఐసీఎంఆర్ జారీ చేసిన సూచనల ప్రకారం హైడ్రాక్సీక్లోరోక్విన్‌తో మరణాలు తగ్గలేదని తెలిపారు. పైగా ఈ మందును అజిత్రోమైసిన్‌తో కలిపి వాడితే తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లు తేల్చారు. ఐవర్ మెక్టిన్ వాడకంపై గతంలోనూ ప్రపంచ ఆరోగ్య సంస్థ పలు హెచ్చరికలు జారీ చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కోర్టు బయట గ్యాంగ్ వార్

- నలుగురి మృతి

**ఢిల్లీ, తొలివెలుగు:**



దేశ రాజధానిలోని రోహిణి కోర్టు వద్ద గ్యాంగ్ వార్ జరిగింది.అడ్వకేట్ ముసుగులో కోర్టు ఆవరణలోకి వచ్చిన ఇద్దరు దుండగులు..ఢిల్లీలోని మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్ స్టర్ జితేందర్‌నుకాల్చి చంపారు.న్యాయమూర్తి వద్ద జితేందర్‌ను ప్రవేశపెట్టేందుకు వచ్చిన సమయంలో ఈ అటాక్ జరిగింది. ఈ ఘటనలో గ్యాంగ్ స్టర్ జితేందర్ లాయర్‌కు కూడా తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.అయితే, కోర్టు వద్ద విచక్షణారహితంగా కాల్పులు జరపటంతో మామూలు వ్యక్తులకు కూడాగాయాలయ్యాయి. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గ్యాంగ్ స్టర్ జితేందర్ పై అటాక్ సమయంలో జితేందర్ కు రక్షణగా ఉన్న ఢిల్లీ పోలీసులు కూడా కాల్పులు జరపటంతో ఎదురుకాల్పుల్లో ఇద్దరు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు



మొత్తం నలుగురు మరణించినట్లు పోలీసులు ధృవీకరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# రాంగ్ కట్టింగ్..2 కోట్ల ఫైన్

ఢిల్లీ, తొలివెలుగు:



హెయిర్ కటింగ్ చేస్తున్న సమయంలో ఒక మోడల్ హెయిర్ స్టయిల్ చెడగొట్టేసినందుకు రూ. 2 కోట్ల పరిహారం కట్టాల్సి వచ్చింది .మోడల్ ఫిర్యాదు మేరకు ఢిల్లీలోని ఒక లగ్జరీ హోటల్‌కు జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఆదేశించింది. ఆమె జుట్టును పూర్తిగా తొలగించడమే కాకుండా.. వైద్యంఅందించే విషయం లోనూ నిర్లక్ష్యం వహించినందుకు ఈ తీర్పునిచ్చింది.ఎనిమిది వారాలో ్గా బాధితురాలికి పరిహారం చెల్లించాలని ఐటీసీని గ్రూపును ఎన్‌సీడీఆర్‌సీ హోఆదేశించింది.న్యూఢిల్లీలో ఒక ఇంటర్వ్యూకు హాజరు అయ్యే క్రమంలోఆష్నారాయ్ అనే మోడల్ 2018 ఏప్రిల్ 12న సాధా రణ హెయిర్‌కట్ కోసం ఐటీసీ మౌర్యలోని సెలూన్‌ను సందర్శించింది. హోఅయితే మోడల్ అడిగిన విధంగా కాకుండా..సిబ్బంది మొత్తం జుట్టును కత్తిరించారు. దీంతో ఆమె మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. దీంత ఆమెకు పరిహారంగా తిరిగి ఆ జుట్టును అందించే చికిత్సను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కానీ చికిత్స ఇచ్చే క్రమంలో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# "హింస" గీతమే మాకిష్టం

కాబూల్, తొలివెలుగు:



రోజులు గడిచేకొద్ది..తాలిబన్ల నిజ స్వరూపం బయటపడుతోంది. ఆఫ్ఘనిస్థాన్‌ను పూర్తిగా చేజిక్కించుకునేవరకు శాంతి వచనాలు వల్లెవేసిన తాలిబన్లు..ఇప్పుడు తమలోని రాక్షసులని నిద్రలేపుతున్నారు.ఆఫ్ఘనిస్థాన్‌లో గతంలో విధించిన కఠినమైన శిక్షలు తిరిగి అమలు చేస్తామని తాలిబాన్ ముఖ్య నాయకుడు ముల్లా నూరుద్దీన్ తురాబి తాజాగా బాంబ్ పేల్చారు.తాముకచ్చితంగా ఇస్లాం నే అనుసరిస్తామని, ఖురాన్ ప్రకారమే చట్టాలను రూపొందిస్తామని చెప్పారు.నూరుద్దీన్ తురాబి తాలిబాన్ వ్యవస్థాపకులలో ఒకరు. గతంలో ఆఫ్ఘనిస్థాన్‌ను తాలిబన్లు పాలించినప్పుడు.. ఇస్లామిక్ చట్టాలు కఠినంగా అమలయ్యేలా ఆయనే పర్యవేక్షించేవారు. తప్పు చేసినవారికి గతంలోలానే ఉరిశిక్షలు,అలాగే కాళ్లు, చేతులు నరికేయటం వంటి శిక్షలు ఖాయంగా ఉంటాయని వెల్లడించారు. అయితే ఈ శిక్షలను బహిరంగంగా విధించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఏడాదికి 70 లక్షల మంది..!

- కరోనా కంటే కాలుష్యమే డేంజర్!
- ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో మార్పులు
- శ్రద్ధ పెట్టకుంటే భవిష్యత్ ప్రమాదమే!
- వచ్చే ఏడాది రానున్న భారత గణాంకాలు






**జెనీవా, తొలివెలుగు:**

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న వేళ ప్రపంచ ఆరోగ్య సంస్థ కాలుష్యంపై విడుదల చేసిన తాజా మార్గదర్శకాలు భయం గొలిపేలా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ కాలుష్యం ప్రమాదస్థాయికి చేరుతోంది. ప్రతి సంవత్సరం ఒక్క వాతావరణ కాలుష్యం కారణంగానే ఏకంగా 70లక్షల మంది మరణిస్తున్న ట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు విడుదల చేసింది. వాతావరణ కాలుష్యంపై మరింత శ్రద్ధ పెడితే కానీ మరణాల సంఖ్యను కంట్రోల్ చేయలేమని తేల్చి చెప్తూ అన్ని దేశాలకు కొత్త మార్గదర్శకాలను పంపింది. 2005లో ఇచ్చిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ తర్వాత ఇప్పుడు కొత్త గణాంకాలు ఇచ్చింది. భారత్ 2009 తర్వాత తిరిగి వచ్చే ఏడాదే తన గణాంకాలను రిలీజ్ చేయనుంది. ఏ సిటీలో ఎయిర్ క్వాలిటి ఎంత ఉంది, పొల్యూషన్ ఎంత ఉందని ప్రకటించనుంది. 16 సంవత్సరాల తర్వాత నిబంధనల్లో చాలా మార్పులు చేసింది. మారిన నెంబర్లతో భారత్‌లో పరిస్థితిని విశ్లేషిస్తే..భారత్ ఎంతో మెరుగవ్వాల్సి ఉంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అయ్యన్నపై అట్రాసిటీ కేసు

మంగళగిరి, తొలివెలుగు:ఏపీ రాజకీయాల్లో ఓ మై సన్ కామెంట్స్ ఇంకా కాక పుట్టిస్తూనే ఉన్నాయి.టీడీపీ సీనియర్ నేత అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు వైసీపీ వర్గాలు బాగానే హర్ట్ అయ్యాయి. ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదవుతున్నాయి.తాజాగా అయ్యన్న పాత్రుడిపైఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. హోం మంత్రి సుచరితపై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ వేముల ప్రసాద్ అనే లాయర్ గుంటూరు అరండల్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దేవుడి భూమి..స్వాహా..!

హన్మకొండ, తొలివెలుగు:హనుమకొండ జిల్లా హనుమాన్ నగర్ లో ఉన్న100 సంవత్సరాల చరిత్ర ఉన్న దాసాంజనేయ దేవాలయం భూమి కబ్జా కు యత్నం జరిగింది.కొన్ని సంవత్సరాలుగా ఆలయ భూములపై కొంత మంది బడా బాబులు కన్నేశారు. దీనితో ఆలయ భూముల రక్షణకై కమిటిగా ఏర్పడి భక్తులు పోరాటం చేస్తున్నారు. పాలకులు,అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం మాత్రం శూన్యంగా మారింది. ఇక కమిటీ సభ్యులు రేపటినుండి రిలే నిరాహార దీక్షలను చేపట్టనున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తెలంగాణకొస్తా: జేసీ

హైదరాబాద్, తొలివెలుగు: మాజీ ఎంపీ,ఏపీ టీడీపీ నేత జేసీ దివాకర్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో సందడి చేశారు.సీఎం కేసీఆర్, కేటీఆర్‌ను కలిసిన తర్వాత, సీఎల్పీ కార్యాలయంలో తన పాత స్నేహితులను కలిసి సరదాగా మాట్లాడారు.తాము తెలంగాణను వదిలి ఎంతో తప్పు చేశామని కామెంట్ చేసిన జేసీ, నాగార్జున సాగర్ లో జానారెడ్డి గెలవరని తాను ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ఏపీతో పోల్చితే తెలంగాణలో రాజకీయాలు బాగున్నాయన్నారు. ఏపీని వదిలి తెలంగాణకు వచ్చేస్తానంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు. అయితే హుజురాబాద్‌లో గెలుపెవరిది అని ప్రశ్నించగా..అక్కడి పరిస్థితులు ఇప్పుడు ఎలా ఉన్నాయో తనకు తెలియదన్నారు.

## మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారు

మంగళగిరి, తొలివెలుగు: వైసీపీ నాయకులు విచ్చలవిడిగా అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు బొండా ఉమ ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారని..ఇక వైసీపీ డ్రగ్స్‌వ్యాపారం వల్ల ఏపీ అంటేనే భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు.డీఆర్ఐ అధికారులు ఆంధ్రా బోర్డర్స్ అంటే జాగ్రత్తగా ఉండాలని పక్కరాష్ట్రాలను హెచ్చరిస్తున్నారని చెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆస్తి కోసం.. కిడ్నాప్

హైదరాబాద్, తొలివెలుగు: ఎస్.ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్ కలకలం రేపింది.ఇద్దరు వృద్ధురాళ్లను నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారు.ఆ ఇద్దరిని అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో బంధించారు.వృద్ధురాలు కేకలు వేయడంతో అమీన్‌పూర్ పోలీసులకు స్థానికులు సమాచారంఇచ్చారు. కోట్ల విలువైన భూమి డాక్యుమెంట్స్‌తో పాటు కొంత బంగారాన్ని అపహరించినట్టు బాధితులు చెబుతున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మహిళ డెడ్ బాడీని..గప్ చుప్‌గా..!

హైదరాబాద్, తొలివెలుగు: హయత్ నగర్‌లో మహిళ మృతదేహాన్ని తరలిస్తూ దొరికిపోయారు ఇద్దరు యువకులు. తొర్రూరు రోడ్డులోని బాతుల చెరువు సమీపంలో జరిగిందీ ఘటన. డెడ్ బాడీని ఓ బ్లాంకెట్‌లో చుట్టి తీసుకెళుతుండగా స్థానికులు గమనించారు. వారిద్దరినీ పట్టుకుని నిలదీశారు. పొంతన లేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి చితకబాది పోలీసులకు అప్పగించారు.అటు.. మహిళ ఒంటిపై దుస్తులు లేకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బస్ భవన్‌కు వాస్తు మార్పులు

హైదరాబాద్, తొలివెలుగు: ఓవైపు భారీగా పెరుగుతున్న డీజిల్ ఖర్చులు, మరోవైపు పాతబడుతున్న బస్సులు ఇవన్నింటికి తోడు కరోనా కష్టాలు,అప్పుల బాధ ..వెరసి ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయటం తప్పదు అన్న సంకేతాలు వినిపిస్తున్నాయి.అయితే, ప్రభుత్వాధినేతలు ఒకలా ఉంటే తాము మరోలా ఎందుకు ఉంటామనుకున్నారో ఏమో..ఇన్నేళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడు ఆర్టీసీ హెడ్ క్వార్టర్స్ బస్ భవన్ కు వాస్తు మార్పులు చేస్తున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మిస్‌ఫైర్ :జవాన్ మృతి

బీజాపూర్, తొలివెలుగు:ఛత్తీస్‌ఘడ్‌లో తుపాకీ మిస్ ఫైర్ అయ్యి..ఒక జవాన్ మృతి చెందాడు.పూర్తి వివరాల్లోకి వెళ్తే... బీజాపూర్ జిల్లా ఊసూరు నుండి బీజాపూర్‌కు బస్‌లో 229 బెటాలియన్ కు చెందిన జవాన్లు వెళ్తున్నారు.అయితే అందులో ఒక జవాన్ కి చెందిన తుపాకి మిస్ ఫైర్ అయ్యి మరో జవాన్ తలకి బులెట్ తగిలింది.దీనితో అక్కడికక్కడే మృతి చెందారు.మృతుడు హర్యానాకు చెందినవాడు.

## స్నానం చేయలేదని..విడాకులు

లక్నో, తొలివెలుగు:ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అలీఘడ్ లో ఓ భర్త విడాకుల కోసం చెప్పిన కారణం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది.రెండు సంవత్సరాల క్రితం పెళ్లైన ఆ జంటకు ఓ పాప కూడా ఉండగా..ఆ భర్త విడాకులు కోరాడు.తన భార్య రోజు స్నానం చేయటం లేదని, తనతో కలిసి ఉండలేనంటూ తెగేసి చెప్పాడు.భార్య స్నానం విషయంలో ప్రతిరోజూ ఇంట్లో ఘర్షణ పడేవారు. ప్రతి రోజు ఇదే జరుగుతుండటంతో ఓ రోజు ఆ భర్త మూడుసార్లు తలాక్ చెప్పాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/